నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం



రైతుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ధరణి కమిటీ చైర్మన్ కోదండరాంరెడ్డి

మేడ్చల్, మార్చి 14 : ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సవరించి, నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని ధరణి కమిటీ చైర్మన్ కోదండ రాంరెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలంలోని బొమ్మరాశిపేట గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 ఏండ్ల కిందట కొనుగోలు చేసిన భూమి సైతం ధరణిలో బ్లాక్ లిస్టులో పెట్టారన్నారు. సుమారు 1050 ఎకరాలు భూమి చాలా కాలంగా సాగు చేస్తున్నా రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. ధరణి లోపాలను అధిగమించడానికి ధరణి పోర్టల్ నూతన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నష్టపోయిన సన్నకారు రైతులకు మేలు చేసేందుకు లోపాలను, సాఫ్ట్‌వేర్ సమస్యలను సవరిస్తామని తెలిపారు. నూతన చట్టాలను రైతులకు న్యాయం చేసేలా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గల్ సెల్ అడ్వయిజర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ వైద్యుడి అరెస్టు

నకిలీ వైద్యుడు రాజు

సిటీబ్యూరో, మార్చి 14(నమస్తే తెలంగాణ): ఎలాంటి వైద్య విద్యార్హతలు లేకుండా డాక్టర్‌గా చలామణి అవుతున్న ఓ నకిలీ వైద్యుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ రష్మీ పెల్మాల్ కథనం ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన రాజు గంగారామ్‌కు ఆయుర్వేద, జనరల్ మెడిసిన్ క్లినిక్‌లలో పనిచేసిన అనుభవం ఉన్నది. ఈజీగా డబ్బులు సంపాదించేందుకు వైద్యుడి అవతారమెత్తాడు. అంబర్‌పేట పటేల్‌నగర్‌లో శ్రీసాయి వెంకటేశ్వర క్లినిక్ పేరుతో క్లినిక్‌ను ప్రారంభించాడు. మందులు రాసే లెటర్ ప్యాడ్‌లపై డాక్టర్ ఏ.రాజు డీఎన్‌వైఎస్, పీజీడీఈఎంఎస్ (ముంబై) అండ్ ఫ్యామిలీ ఫిజిషియన్ అంటూ రాసుకున్నాడు. అతడి అర్హతలకు తగిన సర్టిఫికెట్లు ఒకటి కూడా లేదు. ఈ విషయం తెలుసుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ బృందం ఈ క్లినిక్‌పై దాడి చేసి, నకిలీ డాక్టర్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడి క్లినిక్ నుంచి పలు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును అంబర్‌పేట పోలీసులకు అప్పగించారు.

నకిలీ కాస్మెటిక్స్ విక్రయిస్తున్న..
బేగంబజార్‌లోని వ్యాపారి అరెస్టు

సిటీబ్యూరో, మార్చి 14 (నమస్తే తెలంగాణ): ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ కాస్మెటిక్స్ వస్తువులను విక్రయిస్తున్న ఓ వ్యాపారిని ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి రూ. 4.17 లక్షల విలువైన నకిలీ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. యాకుత్‌పురాకు చెందిన తబిర్ అహ్మద్ లస్కర్ బేగంబజార్‌లోని ఆర్‌కే ప్లాజాలో '07 స్టార్స్ కాస్మెటిక్స్' పేరుతో వ్యాపారం చేస్తున్నాడు. నకిలీ కాస్మెటిక్స్ వస్తువులు విక్రయిస్తున్న నిందితుడిని అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి నకిలీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కేసు తదుపరి విచారణ నిమిత్తం షాహినాయత్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

ఔటర్ రోడ్డుపై ప్రమాదం

టిప్పర్‌ను ఢీకొని.. లారీ డ్రైవర్ మృతి

ప్రభు(ఫైల్)

శేరిలింగంపల్లి, మార్చి 14: వట్టినాగులపల్లి ఔటర్ రింగు రోడ్డుపై గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ పూర్తిగా ధ్వంసం కాగా.. చనిపోయిన లారీ డ్రైవర్ మృతదేహాన్ని పోలీసులు క్రేన్ సాయంతో బయటకు తీశారు. గచ్చిబౌలి పోలీసుల కథనం ప్రకారం.. తమిళనాడుకు చెందిన ఎ.ప్రభు (35), మత్తియలగన్ (36)డ్రైవర్లు. ఉత్తరప్రదేశ్ నుంచి కేరళ రాష్ట్రానికి గ్లాస్ డెలివరీ చేసేందుకు లారీ లోడ్‌తో ఈనెల 10న బయలుదేరారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున ఔటర్‌రింగు రోడ్డు మీదుగా వెళ్తున్నారు. ప్రభు లారీ డ్రైవింగ్ చేస్తుండగా.. మరో డ్రైవర్ మత్తియలగన్ క్యాబిన్‌లో నిద్రిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. అదే సమయంలో సుల్తాన్‌పూర్ నుంచి కోకాపేటకు డస్ట్ లోడుతో వెళ్తున్న టిప్పర్ వాహనం ఔటర్ రింగు రోడ్డు వట్టినాగులపల్లి సబ్‌స్టేషన్ సమీపంలోకి వెళ్తుండగా.. టైర్ పేలడంతో రహదారి మధ్యలో ఆగిపోయింది. ఔటర్ రింగు రోడ్డు మొబైల్ టీమ్ సైతం అక్కడికి చేరుకుని.. టిప్పర్‌ను రహదారి పైనుంచి తీసేందుకు క్రేన్‌కు సమాచారమిచ్చారు. రోడ్డు మధ్యలో నిలిచిపోయిన టిప్పర్‌ను గమనించని లారీ డ్రైవర్ ప్రభు.. వేగంగా వచ్చి వెనుక నుంచి టిప్పర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గ్లాస్ లోడ్‌తో ఉన్న లారీ క్యాబిన్ తుక్కుతుక్కు కాగా.. లారీ నడుపుతున్న ప్రభు తీవ్ర గాయాలతో లారీ శిథిలాల్లో ఇరుక్కుపోయాడు. క్యాబిన్‌లో నిద్రపోతున్న మత్తియలగన్ ప్రమాద సమయంలో క్యాబిన్ నుంచి ఎగిరి రహదారిపై పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలతో క్యాబిన్‌లో చిక్కుకుపోయిన ప్రభు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

తప్పుడు ప్రచారం చేస్తూ.. బ్లాక్‌మెయిల్

సీరియల్ నటి ఐశ్వర్య భర్తపై కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 14: సీరియల్ నటి ఐశ్వర్య, ఆమె భర్త శ్యామ్‌కుమార్‌కు మధ్య జరుగుతున్న వివాదంలో తనను అనవసరంగా లాగుతూ డబ్బులు డిమాండ్ చేశారంటూ ఓ వ్యక్తి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. గత కొంతకాలంగా సీరియల్ నటి ఐశ్వర్యకు, ఆమె భర్త శ్యామ్‌కుమార్ మధ్య వివాదం నడుస్తున్నది. ఒకరిపై ఒకరు తీవ్రమైన ఆరోపణలు చేసుకుంటూ.. మీడియాకు ఎక్కారు.

కాగా, కమలాపురికాలనీ నివాసి రమేశ్ బాబుకు మూడేండ్లుగా ఐశ్వర్య కుటుంబంతో పరిచయం ఉన్నది. ఐశ్వర్యతో పెళ్లయిన అనంతరం ఆమె భర్త శ్యామ్‌కుమార్‌తో కూడా స్నేహం ఏర్పడింది. గతేడాడి సెప్టెంబర్ 26న శ్యామ్‌కుమార్ తనకు ఫోన్‌చేసి, తన వద్ద కొన్ని ఫొటోలు ఉన్నాయని, వాటిని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరించాడని, రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడంటూ బుధవారం రాత్రి రమేశ్‌బాబు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో కూడా ఫోన్ ద్వారా శ్యామ్‌కుమార్ బెదిరింపులకు పాల్పడినా పట్టించుకోలేదని, తాజాగా అతడు సోషల్ మీడియా వేదికగా తన పేరును వాడుతూ తప్పుడు ప్రచారం చేయడంతో పాటు కొన్ని మార్ఫింగ్ ఫొటోలు కూడా చూపిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు నిందితుడు శ్యామ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటాం : బల్దియా

సీతాఫల్‌మండిలో అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న సిబ్బంది

సికింద్రాబాద్, మార్చి14: సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ అధికారులు కొరడా ఝుళిపించారు. బుధవారం మధ్యాహ్నం జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ -29 టౌన్ ప్లానింగ్ అధికారి రజిత తమ సిబ్బందితో కలిసి సీతాఫల్ మండిలో అనుమతులు లేని అక్రమ కట్టడాన్ని స్థానికుల ఫిర్యాదు మేరకు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఈ భవనానికి గతంలో నోటీసులు ఇచ్చామని, అయినా నిర్మిస్తున్నారని చెప్పారు. అక్రమ కట్టడాలను ఉపక్షించేది లేదని, ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని, ఎవరిని వదిలేది లేదన్నారు. జోనల్ కమిషనర్ రవికిరణ్, ఉప కమిషనర్ సుభాష్‌రావు ఆదేశాలతో అక్రమ కట్టాడాలపై చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు టౌన్ ప్లానర్లు ప్రకాశ్, మానిక, చైన్‌మన్లు నాగయ్య, ఆంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ పోర్నోగ్రఫీ.. చట్టరీత్యా నేరం

బన్సీలాల్‌పేట్, మార్చి 14 : చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం చట్టరీత్యా నేరమని, ఎవరైనా రహస్యంగా చూసినా, కంటెంట్ కలిగి ఉన్నా సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయెన్స్ పార్ట్‌నర్ ఎస్.నాగరాజ అన్నారు. ఇటీవల ఒక కేసులో మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దేశవ్యాప్తంగా 120 ఎన్‌జీఓలు సుప్రీం కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. దీంతో తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. చిన్న పిల్లల లైంగిక నేరాలకు చెందిన కంటెంట్ ఫోన్‌లలో ఉంటే జిల్లా, జాతీయ, అంతర్జాతీయ పోలీసులు నిఘా ద్వారా గుర్తిస్తారని, అలాంటి వ్యక్తులు పోక్సో చట్ట ప్రకారం శిక్షార్హులని తెలిపారు.

శివబాలకృష్ణ బెయిల్ తిరస్కరణ

నాంపల్లి కోర్టులు, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి మహ్మద్ అఫ్రోజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిందితుడైన అతడు రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో కొనసాగుతున్నాడు. అతడి తమ్ముడు శివ నవీన్‌కుమార్ సైతం జైలులోనే ఉన్నాడు. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని నిందితుడి తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో నిందితుడికి బెయిల్ మంజూరు చేయరాదని ఏసీబీ పీపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. కోర్టు పీపీ వాదనలను ఏకీభవించింది. బినామీలపై ఉన్న ఆస్తుల వివరాలను సేకరిస్తున్నట్టు పీపీ కోర్టుకు విన్నవించారు. ఈ సమయంలో నిందితులు బెయిల్‌పై విడుదలైతే సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉంటుందని పీపీ కోర్టుకు తెలిపారు.

భోలక్‌పూర్‌లో దారుణ హత్య

మహ్మద్ గౌస్(ఫైల్)

ముషీరాబాద్, మార్చి 14: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భోలక్‌పూర్ మండీగల్లీకి చెందిన మహ్మద్ గౌస్(45) కొంతకాలంగా ఛాయ్ హోటల్ నిర్వహిస్తున్నాడు. అతడి భార్య, పిల్లలు డబీల్‌పురాలో ఉంటున్నారు. మహ్మద్ గౌస్ భోలక్‌పూర్‌లో ఛాయ్ హోటల్ నిర్వహిస్తున్న భవనంలోనే ఓ గది అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. కాగా, స్థానికంగా ఉండే ఓ మహిళతో మహ్మద్ గౌస్ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఇటీవల సదరు మహిళ భర్త చనిపోయాడు. మహ్మద్ గౌస్ హోటల్‌లో పని చేస్తున్న ఫయాజ్ అహ్మద్‌తో సైతం సదరు మహిళ వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నది. ఫయాజ్ అహ్మద్ ఆ మహిళను వివాహం చేసుకున్నట్లు ప్రచారం చేసుకున్నాడు. విషయం తెలిసిన మహ్మద్ గౌస్ అతడిని పనిలో నుంచి తీసివేసి.. అక్కడి నుంచి పంపించి వేశాడు. దీంతో కొంత కాలంగా వీరిద్దరి మధ్య గొడవ మొదలైంది. ఎలాగైనా మహ్మద్ గౌస్‌ను అడ్డుతొలగించుకోవాలని ఫయాజ్ అహ్మద్ పథకం వేశాడు. గురువారం మధ్యాహ్నం మహ్మద్ గౌస్ వద్దకు వచ్చిన ఫయాజ్.. ఒక్కసారిగా కత్తితో తొడపై దాడి చేశాడు. ప్రతిఘటించే ప్రయత్నం చేసిన మహ్మద్ గౌస్‌కు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన మహ్మద్ గౌస్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలాన్ని చిక్కడపల్లి ఏసీపీ రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య పరిశీలించారు.

గ్రీన్ చానల్‌తో గుండె తరలింపు

సిటీబ్యూరో, మార్చి 14 (నమస్తే తెలంగాణ): గ్రీన్ చానల్‌తో గురువారం ఎల్బీనగర్‌లోని గ్లోబల్ ఆస్పత్రి నుంచి జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానకు సికింద్రాబాద్ మీదుగా 37 నిమిషాల్లో లైవ్ ఆర్గాన్ (గుండె)ను అంబులెన్స్‌లో తరలించినట్లు రాచకొండ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9.19 గంటల సమయంలో ఎల్బీనగర్ నుంచి బయలుదేరగా.. 29.1 కిలోమీటర్ల దూరాన్ని 9.56 నిమిషాల్లో చేరుకున్నట్లు చెప్పారు.

మోదీ.. రైతు వ్యతిరేక విధానాలపై..
బలమైన ఉద్యమం చేయాలి

కిసాన్ మోర్చా కన్వీనర్ టి.సాగర్..

కవాడిగూడ, మార్చి 14: కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని, వీటికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేయాల్సిన అవసరం ఉన్నదని కిసాన్ మోర్చా కన్వీనర్ టి.సాగర్ పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.సాగర్ మాట్లాడుతూ.. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. రుణమాఫీ చట్టాలను తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ, సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ రాయల చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి. వెంకటేశ్, సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్లు భిక్షపతి, మండల వెంకన్న, జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.కాంతయ్య, వెంకట్‌రామ్, కార్మిక సంఘం నాయకులు భూపాల్, సూర్యం, ఎం.శ్రీనివాస్, జనార్దన్, మహిళా సంఘం నాయకురాళ్లు ఝాన్సీ, అరుణ, అనురాధ, లిజీ, సంధ్య, దేవి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల పనితీరుపై సమీక్ష

రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ 40వ త్రైమాసిక సమావేశం గురువారం జరిగింది. డిసెంబర్- 2023తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకుల పనితీరును గురువారం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమీక్షించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీసీఎం రాజేశ్‌కుమార్, ఆర్బీఐ ఎఫ్ఐడీడీ డీజీఎం జగదీశ్‌కుమార్, నాబార్డ్ జీఎం పీటీ ఉష, ఎస్‌బీఐ జీఎం.. ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ దేబాషిష్ మిత్ర తదితరులు పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్, మార్చి 14

కారు ఢీ కొని.. వ్యక్తి మృతి

మెహిదీపట్నం, మార్చి 14: కారు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ధూల్‌పేటకు చెందిన గోవింద్ సింగ్(40)ఆటో డ్రైవర్. బుధవారం రాత్రి గోల్కొండ ఇబ్రహింబాగ్ సమీపంలో అతడిని గుర్తు తెలియని కారు ఢీకొట్టి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన గోవింద్‌సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం ఉస్మానియా మార్చురీలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

కూతురు పెండ్లికి డబ్బులు లేవని...

కాచిగూడ,మార్చి 14: కూతురు పెండ్లికి డబ్బులు లేవనే మనస్తాపంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై హెచ్.నరేశ్ కథనం ప్రకారం.. నింబోలీఅడ్డా ప్రాంతానికి చెందిన దర్వాదే శంకర్ భార్య దర్వాదే బాగ్రత (43) ఇండ్లల్లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నది. భర్త విడిచిపెట్టి మహారాష్ట్రలో ఉండటం, కూతురు పెండ్లికి డబ్బులు లేకపోవడంతో మనస్తాపానికి గురైన ఆమె బుధవారం రాత్రి బాత్‌రూమ్ క్లీన్ చేసే రసాయనం తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై నరేశ్ తెలిపారు.

ప్రణీత్‌రావును కస్టడీకి కోరుతూ పిటిషన్

నాంపల్లి కోర్టులు, మార్చి 14(నమస్తే తెలంగాణ): ప్రత్యేక నిఘా విభాగం మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పంజాగుట్ట పోలీసులు 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట గురువారం పిటిషన్‌ను దాఖలు చేశారు. దీంతో నిందితుడికి నోటీసులు జారీ చేయాలంటూ అధికారులను కోర్టు ఆదేశించింది. నిందితుడికి 14 రోజులపాటు రిమాండ్ విధించడంతో అధికారులు జైలుకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS
★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL
★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TOURS & TRAVELS
★29/03 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య 12 రో॥; ★03/05 - గోరఖ్‌పూర్, కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక, మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME
★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

EDUCATION
★Dear Science and Maths Teachers around Himayat Nagar "To Scale Greater Heights" in your Career Whats App your details on 6309824365. NT-319784

PLOT FOR SALE
★బీబీనగర్ to అనంతారం, కేసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★కేవలం 6 లక్షలకే ప్లాట్ శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాట్‌తో ప్రతినెల రూ. 12,000/- రెంట్ నెలకు. 7893397527. NT-311590

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567, 1 Week only. NT-320385

యాదాద్రి To భద్రాచలం హైవే
★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

HMDA PLOTS
★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

FARM PLOTS FOR SALE
★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

లాంచింగ్ ఆఫర్
★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE
★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE
★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

LEASE
★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

WANTED
★సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

★ప్రముఖ ISO Certified సంస్థ నందు పని చేయుటకు నిరుద్యోగ యువకులు ఆఫీస్ అసిస్టెంట్స్ మరియు టెలికాలర్స్, హెల్పర్స్ వెంటనే కావలెను. 7675910480. NT-319995

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★ప్రముఖ రియల్ ఎస్టేట్స్ కం॥లో టెలికాలర్స్ & మార్కెటింగ్ చేయుటకు (M/F) - 10 No. కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ 15K-30K + ఇన్సెంటివ్స్ డైరెక్ట్ కం॥. ఫోన్: 8499900095. ఆఫీస్ @ హబ్సిగూడ, site @ యాదాద్రి. NT-311866

FIELD SUPPORT ENGINEERS
★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్
★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "ట